# ప్రజాస్వామికాన్ని నిల్పడానికి కొయలిషన్ పద్ధతే శరణ్యం!

## గట్టివారు కాంగ్రెస్ కార్యకర్తలైతే పాత పందికొక్కులు నాయకులై వుండగలరా?

"71 వ కాంగ్రెస్ మహాసభ సాధించిన ఘనకార్యం ఏమిటి?"

"ఏమో?"

ప్రజలు తమలో తాము ఈ విధంగా సంభాషించుకోవడం మామూలైనది.

కాని, సూక్ష్మంగా విచారిస్తే ఒక్కటి-ఒక్క ఘనకార్యం ఆ మహాసభ సాధించి దనక తప్పదు.

ఏమిటది? కోయలిషన్ ప్రభుత్వం వైపుకు గంటు.

రాజాజీ హితవును ప్రతిపక్షాలు పాటించకున్నా, ప్రభుత్వ పక్షం-కేంద్రాన్ని పాలించేపక్షం- దాని మర్మాన్ని కనిపెట్టింది.

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికై ప్రతిపక్షాలకు రాజాజీ కలిసి రండని మంత్రోపదేశం చేశారు. అంతపనీ జరుగుతుందనుకున్నారు. కాని ఆ కలయిక మృగతృష్ణగా మారింది. ఇంతలో పశ్చిమ బంగాళంలో తరుణం వచ్చేసరికి, ఆ రాష్ట్ర ప్రభుత్వంలో నుంచి బయటపడిన బృందంతో కలిసి కాంగ్రెస్‌పార్టీ ఆ ప్రభుత్వాన్ని పడగొట్టిందింది. ఆ తంత్రాన్ని ఇప్పుడు శంఖంలోపోసి తీర్థంగా చేశారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల బండారం బయట పడిందని ప్రచారం చేసుకుంటూ ఇందిరాగాంధి హైదరాబాద్ చేరింది. బంగాళంలో పడగొట్టిన ప్రభుత్వానికి బదులుగా

**వారం వారం**

దేశ భ్రమణ

వచ్చిన ఘోష్ ప్రభుత్వంలో చేరడానికి బంగాళపు కాంగ్రెస్‌పార్టీకి ఆదేశం జారీ చేయిందింది.

ఈ సమయంలో ప్రజాస్వామికాన్ని దేశంలో నిల్పడానికి కోయలిషన్ ప్రభుత్వ పద్ధతే శరణ్యం.

ఇకమీద ప్రతిపక్షాలైనా ఈసమూనాను అనుసరించగల్గితేనే నిల్వగలవు.

యునైటెడ్‌ఫ్రంట్ పద్ధతి బిపలమైన కావున ప్రతిపక్షాలిక ఈ కోయలిషన్ మార్గాన్ని అనుసరించక తప్పదు-

పరస్పరం విరుద్ధమైనపక్షాలు కలిసేది యునైటెడ్‌ఫ్రంట్. ఒకొరుల కార్యక్రమాలలో, తత్వాలలో పోలికవుండి కలిస్తే కోయలిషన్ అంటారు.

దేశంలో ప్రజాసోషలిస్టుపార్టీ, జనసంఘం, స్వతంత్రపార్టీలవారు కోయలిషన్ మార్గానికి అనుకూలురు.

ప్రజాభిప్రాయం సాధారణంగా ఇందుకే ఆమోదాన్ని సూచిస్తున్నది.

అందువలన, ఈసమయంలో కోయలిషన్ వరప్రసాదం గావించిన కాంగ్రెస్ మహాసభకు దేశం రుణపడివుంటుంది.

' ' '

కాంగ్రెస్ మహాసభ నిర్ణయం మరొకటి గమనించదగినది. అది రహస్యసమావేశానికి సంబంధించినది. బహిరంగంగా ఏమీ సాధించలేనివారు రహస్యంగా ఏమి సాధిస్తారో చూడవలసియున్నది. మొత్తానికి మన కొండయ్య మూలాన మనకు కొండంత ఆశ గలిగిన ఒక ప్రస్తావన మహాసభలో ఆమోదం పొందినది.



కొయలిషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప

ఆ రహస్య సమావేశంలో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ చర్చించబోయేది మహాసభకు ప్రథమ అనధికార తీర్మానంగా వచ్చిన ప్రతిపాదనలోని అంశాలేనా? అట్లయితే ఆ సమావేశం ఫలించవచ్చును.

కార్యకర్తలులేని రాజకీయసంస్థ మేకపోతు గాంభీర్యం ఎంతకాలం నిలుస్తుంది? అందువలన దీక్షగల కార్యోన్ముఖులను సిద్ధం చేసేందుకు తలంపు రావడం మంచిదే.

' ' '

అట్టి గట్టివారు కాంగ్రెస్ కార్యకర్తలైతే, మొన్న ఎన్నికైన (అదీ ఒక ఎన్నికైతే?) old bandicoots పాత పందికొక్కులు (తర్జుమాలోని తీక్షత శమించుగాక!) కాంగ్రెస్ నాయకులై వుండగలరా?

వుండలేరు. వుండరాదు. వీరుంటే నష్టం గాని, వీరి నాయకత్వం నష్టమైతే దేశానికేమీ నష్టంరాదు; కాంగ్రెస్ సంస్థకు మరింత లాభమే వస్తుంది.

అప్పుడు, ఒరిస్సాలో వుండేటట్లుగా-తమిళనాడులో వుండేటట్లుగా మంచి ప్రభుత్వాలను కాంగ్రెస్‌పార్టీ నడిపించగలదు.

కాంగ్రెసేతర పక్షాలను తిట్టిపోయక, అందులో మంచితనం, నీతి-నియమం-బలంగల పక్షాలవద్ద కాంగ్రెస్ పార్టీ పాఠాలు నేర్చుకోవడం మేలు.

' ' '

ఆ మహాసభ సమయంలోనే తాష్కెంట్ సంధి-అమరుడైన లాల్‌బహదుర్ శాస్త్రి సాంవత్సరీకాలు జరగడం విశేషం. మన రాష్ట్రపతి- మన ప్రధాని శాస్త్రీజీ సంస్మరణాన్ని స్మరించి, తాష్కెంట్ సంధి ప్రాధాన్యాన్ని స్తుతించారు.

పాకిస్తాన్‌లో దాని ప్రస్తావనలేదు. లాంఛనప్రాయంగా ఆ సంధి నిగూర్చి ప్రకటన అత్యల్పంగా జరిగివుండవచ్చును. అంతకంటె ఎక్కువచర్చ ఆ సీమలో జరిగితే ఒట్టు!

కాశ్మీర్ తమకు పూర్తిగా దక్కితేతప్ప ఆనందానికి కారణం గల్గుతుందని పాక్ నాయకులు గావించిన ప్రకటనలు మాత్రం పెద్ద ప్రచారాన్ని పొందినవి.

బినా, రష్యా సమ-దృష్టి తరగదు! ఇంకా నయం-బినవారికి ఆటల్లో, కాని వారికి కంచాల్లో పెట్టడంలేదు.

మనకూ - పాకిస్తాన్కూ సంబంధించినంతవరకూ రమారమిగా అమెరికా, రష్యాల దృక్పథం ఒకటిగానే వున్నది! ఆ విధంగా పనిచేసింది మన అలీన విధానం-అతే దోషం ఆ విధానంలోలేదు, దానిని అమలుచేయడంలో సంభవించిన వక్రగతిలో దోషంవున్నదని అంటారు.

' ' '

కాశ్మీర సమస్యలో పాక్‌కాష్టైబిరిగి నేతిలోపడింది-అబ్దుల్లా విడుదలతో. ఆయన విమోచనంకోసం భారతప్రజానాయకులు కృషిచేశారు. విడుదలకాగానే, షేక్‌సాహెబును పాకిస్తాన్ అభినందించింది. ఈసాధనాన్ని పాక్‌ప్రభువులు గొప్ప యుక్తితో వినియోగించ దలచుకున్నారు. కాని, పాక్‌సాధనంగావుంటే

—కొరవ 8 వ పేజీలో

# లోకవృత్తం

లోకసంచారి

- హో వున్నా లేకున్నా వియత్‌నాం యుద్ధం ఎక్కువకాలం సాగదు!
- కాంబోడియాది ఒక గొడవ
- పశ్చిమాసియా పరాధీనమవుతున్నది!
- భారత పాకిస్తాన్ మైత్రి- టిటో ప్రయత్నం శుద్ధ దండుగ!
- ఫ్రాంటియర్‌గాంధీ ఏమన్నాడు?

వియత్‌నాం కాష్టం కాలుతూనే వున్నది కాని ఈ పంక్తు లందేలోపుగా ఒక శాంతి యత్నం కొనసాగితే ఆశ్చర్యపడవలసిన పనిలేదు.

ఉత్తర వియత్‌నాం ప్రెసిడెంటు హో చి మిన్ సజీవంగా వుండగా శాంతి రాదనుకోవడం పొరబాటు. పాశ్చాత్య ప్రపంచం వివేకంతో ప్రవర్తించివుంటే అతడా కటితో అయివుండేవాడు. ప్రస్తుతం గతజల సేతుబంధన మెందుకు, పోనీయండి.

హో వున్నా, లేకున్నా వియత్‌నాం యుద్ధం ఎక్కువకాలం సాగదు. ఆ యుద్ధానికి కాలదోషం పట్టింది.

రాబోవు అమెరికా అధ్యక్షుని ఎన్ని

—కొరవ 7 వ పేజీలో



ఉ. వియత్‌నాం అధ్యక్షుడు హొచిమిన్ సజీవుడా? విగతజీవుడా?

అతను ఒక ఉపాధ్యాయుడు. అతని విశిష్ట సేవకు రాష్ట్రపతి బహుమానం లభించింది. అతని ఆనందానికి కారణం తనకు లభించిన గౌరవమేకాదు. అతనంటాడు "నా పిల్లలు మంచి స్థితిలో వున్నారు గనుక నాకు ఆనందంగా వుంది ఉన్నదల్లా ఇద్దరు కూతుర్లు. పెద్దమ్మాయి లెక్చరరుగా ఉద్యోగం చేస్తోంది. రెండో అమ్మాయి మెడిసన్ చదువుతోంది. కొద్ది మంది పిల్లలుంటేనే వాళ్ల జీవితాలకు



న్యాయం చేకూర్చ గలము. ఆ పని నేను చేశాను అందుకే ఆనందంగా వున్నాను."

**అతను ఆనందంగా వున్నాడు—**

**మరి మీరు?**



DAVP 67/185

